విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 07, అక్టోబరు 2025

గుంతల రహదారులకు టోల్ ఫీజు కట్టం

విశాలాంధ్ర - డోన్ : అమక తాడు టోల్ ప్లాజా యజమాన్యం పాడైపోయిన రోడ్లను వేసిన తర్వాతనే వాహనాలకు ఫీజులు వసూలు చెయ్యాలని, అలా కాకుండా గుంతల దారులకు ఫీజ్ కట్టమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. రంగనాయుడు అన్నారు. డోన్ మండలంలోని జగదుర్తి గ్రామం దగ్గర ఆమక తాడు టోల్ ప్లాజా మేనేజర్ కి సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, మండల కార్యదర్శి బి.నారాయణలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ జాతీయ 44వ రహదారి దాదాపుగా కర్నూలు నుండి అనంతపురం వరకు హైవే రోడ్లన్నీ గుంతల గుంతలుగా పాడైపోయినాయన్నారు. జాతీయ 44వ రహదారి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నిత్యం వేల వాహనాలు తిరుగుతుంటాయన్నారు. ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. మూడు రోజుల క్రితం టోల్గేట్ దగ్గర పాడైపోయిన రోడ్లన్నీ వేస్తే టోల్గేట్ ఫీజులు కడతాం లేదంటే కట్టమని ఎదురు తిరిగిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. నేషనల్ హైవే రోడ్డు టోల్గేట్ పెట్టి వాహనా దారుల నుండి వేల రూపాయలు రోజు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫాస్ట్ ట్రాక్ పెట్టి ఖజానా ను కాళీ చేస్తున్నారన్నారు. ఫాస్ట్ గా రోడ్లు ఎందుకు వేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రోడ్లకు మరమ్మత్తులు చేపట్టక పోతే సీపీఐ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నాగరాజు, పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్,చేతివృత్తి దారుల సమైక్య జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ప్యాపిలి మండల కార్యదర్శి మహేష్, ఏ ఐ వై ఎఫ్ నాయకులు నాగరాజు, మనోహర్, కరీం తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దుదాం

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను క్రమంగా నిషేధించాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లాను శుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సత్సంకల్పంతో పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పిలుపునిచ్చారు. పీజీఆర్ఎస్ హాల్లో స్వచ్ఛ ఆంధ్రా అవార్డ్స్-2025 జిల్లా స్థాయి బహుమతుల ప్రధాన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శేషన్న, డీపీవో లలితాబాయి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డోన్ మున్సిపల్ చైర్‌పర్సన్ రాజేష్, నంద్యాల ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్‌తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే మూడు నెలల్లో నంద్యాల జిల్లాలో ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దే దిశగా ప్రతి ఒక్కరూ చురుకుగా పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొనాలని తీర్మానించారు. నంద్యాల జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలున్నందున వాటిని పరిశుభ్రంగా ఉంచి పర్యాటకులకు ఆహ్లాదకర అనుభవం కలిగించేందుకు కృషి చేయాలన్నారు. మున్సిపల్ డంపింగ్ యార్డ్ 17 ఎకరాల్లో విస్తరించి ఉందని, ఇటీవల కాలంలో 6 వేల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించి 520 మొక్కలను నాటినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం, స్వచ్ఛ ఆంధ్రా అవార్డ్స్-2025లో రాష్ట్ర స్థాయిలో "మన ఊరు - మన గుడి -మన బాధ్యత" స్వచ్ఛంద సంస్థ అవార్డు లభించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వివిధ విభాగాల్లో మొత్తం 51 అవార్డులు సాధించిన నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మేమెంటోలు, సర్టిఫికెట్లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేసి, వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించి పెండింగ్ క్లైమ్లను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వి.రఘురామ్ మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నందికొట్కూరు మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూర్, వడ్డేమాన్, అల్లూరు మల్యాల గ్రామాల్లో పర్యటించి భవన నిర్మాణ కార్మికుల చే సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏఐటీయూసీ తదితర కార్మిక సంఘాలు పోరాటాల వలన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ కోసం బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డును పోరాడి సాధించుకోవడం జరిగిందన్నారు. బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదాల్లో గాయపడిన, మరణించిన వారికి నష్టపరిహారాలు చెల్లించడం, కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్స్, మహిళలకు ప్రసూతి కాన్పు సహాయాలు తదితర అనేక ప్రయోజనాలు అందేవన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బిల్డింగ్ వెల్ఫేర్ ఫండ్ నిధులను పక్కదారి పట్టించారని దీనితో 50 వేలకు పైగా భవన నిర్మాణ కార్మికులకు రావలసిన పెండింగ్ క్లైములు పేరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులు కూటమి ప్రభుత్వం పెద్దల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లడం జరిగిందని ఆ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డును యధావిధిగా పునరుద్ధరణ చేసి మరిన్ని అదనపు సౌకర్యాలు కల్పిస్తామని హామీని ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం దాటిందని కాబట్టి వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి 50 వేల పెండింగ్ క్లెయిమ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సంతకాల సేకరణ ను పూర్తి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మహమ్మద్ రఫీ, నూరుల్లా బేగ్, విష్ణు, ప్రతాప్, షేక్షావలి, అన్వర్, రాజు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పంపిణీ

విశాలాంధ్ర - శిరువెళ్ల : మండల కేంద్రంలోని కొల్లి జోజి అను బాధితునికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన రూ.66,880 చెక్కును టీడీపీ రాష్ట్ర యువనేత భూమ భార్గవ్ రామ్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేసినట్లు శిరివెళ్ల ఎస్సీ కాలనీ ఎన్నికల బూత్ ఇన్చార్జి గిత్తల రాజు తెలిపారు. కొల్లి జోజీ అనారోగ్య కారణాల ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్‌లో వైద్య సేవలు పొందారని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జోజి కుటుంబానికి వైద్య సేవల ఖర్చు బారంగా మారడం వల్ల ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమ అఖిల ప్రియ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందించిన చెక్కును భూమా భార్గవ్ రామ్ అందజేసి మానవతా హృదయం చాటుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయం నీది నుండి లబ్ధి పొందిన కుటుంబాలు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గ్రంధాలయానికి పుస్తకాల బహుకరణ

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణంలో ఉన్నటువంటి సిఐసి చర్చి ఎదురుగా ఉన్నటువంటి గ్రంథాలయానికి సోమవారం ధాన్య పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ వారు ఆధ్యాత్మికమైన 163 పుస్తకాలను గ్రంథాలయ శాఖ అధికారి మురళీధర్‌కు అందజేశారు. అనంతరం గ్రంథాలయ శాఖ అధికారి మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి ప్రజలు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదివి వారి పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ప్రతిరోజు ప్రతి మనిషి కనీసం ఒక గంట సేపు మంచి జ్ఞానపరమైన పుస్తకాలు చదివినట్లయితే వారు సమాజానికి దోహత పడతారన్నారు.

బనగానపల్లె ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె మండల ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని 9మంది విద్యార్థులతో జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి సూర్య ప్రతాప్ ఎంపిక చేయడం జరిగింది. సోమవారం నాడు స్థానిక ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శిగా చందు, అధ్యక్షుడుగా మతేష్, ఉపాధ్యక్షులుగా మనోజ్, విశ్వతేజ, కిరణ్, రాజేష్‌లను ఎన్నిక చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి చందు మాట్లాడుతూ మండలంలో విద్యార్థులకు నిత్యం అందుబాటులో ఉండి విద్యార్థుల సమస్యల కొరకు కృషి చేస్తానన్నారు.

ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - చాగలమర్రి : కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను నంద్యాల పార్లమెంటరీ బిసిసెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పట్టణంలోని 2,3సచివాలయాల పరధిలోని 8,9,10వ వార్డులలో ఇంటింటికి వెళ్ళి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ ఇమామ్‌భాష,జిఎంఎస్కే సాగరకుమారి, టిడిపి నాయకులు గుత్తి నరసింహుడు, టైలర్ భాష, కశినేని ఓబులేసు, దాదాపీర్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

అన్న ప్రసాద వితరణ పథకానికి విరాళం

విశాలాంధ్ర -శ్రీశైలం: శ్రీశైలం మహాక్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ పథకానికి గుంటూరుకు చెందిన వీర శేఖరరావు రూ.లక్ష 116 కర్నూలుకు చెందిన ఎల్.రమేష్ బాబు రూ.లక్ష వెయ్యి101 రూపాయలు పర్యవేక్షకులు కె.శివప్ర సాద్‌కు అందించారు. విరాళానికి సంబంధించిన తగు రసీదు,ప్రసాదాలు శేషవస్త్రం అందించి దాతను ప్రోత్సహించారు.

అహోబిలంలో కనులవిందుగా ..

జలపాతాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రకృతి కాంత ఆకుపచ్చని చీర కట్టినట్లుగా నల్లమల అటవీ ప్రాంతం కళకళలాడుతుంది. ఎటు చూసినా పచ్చని అందాలు, సెలయేర్లు, పక్షుల కిలకిలలు, జలపాతాలతో ప్రకృతి ప్రేమికులను కట్టిపడేస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలతో నల్లమల అటవీ ప్రాంతం పూర్తిగా పచ్చదనం పరుచుకొని పర్యాటకుల మదిని దోచేస్తుంది. దిగువ అహోబిలం నుంచి ఎగువ అహోబిలం వరకు ఉన్న ఎనిమిది కిలోమీటర్ల రహదారి ప్రయాణం పచ్చని చెట్లతో, సెలయేరులతో ప్రేమికులను పరవశింప చేస్తుంది. ఎగువ ఆహోబిలం చేరుకోగానే ఎత్తయిన కొండ నుంచి జాలు వారుతున్న జలపాతాలు ఆకట్టుకుంటున్నాయి. వరాహ నరసింహస్వామి సమీపం నుంచి ఎగువ అహోబిలం ఆలయం వద్ద అలాగే ప్రహ్లాద బడి, జ్వాలా నరసింహ స్వామి ఆలయం సమీపంలో ఎత్తైన కొండల నుంచి జాలువారుతున్న జలపాతాలు మంత్రముగ్ధుల్ని చేస్తున్నాయి. ఎగువఆహోబిలం ఆలయం నుంచి వంతెన మీదుగా కాలినడకన ఆలయ సమీపంలోకి వెళ్లగానే జలపాతాలు చిన్న చిన్న సెలయేర్లు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. అక్కడ నుంచి ముందుకు సాగితే ఎటు చూసినా పచ్చని కొండలు, ఎత్తైన వృక్షాలు,పక్షుల శబ్దాలతో పర్యాటకులకు ఆకట్టుకుంటున్నాయి.

ప్రభుత్వ ఆసుపత్రిలో విషాదం

- ఇంజక్షన్ వికటించడంతో వ్యక్తి మృతి
- వైద్యుల నిర్లక్ష్యంపై బంధువుల ఆందోళన..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కొలిమిగుండ్ల మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన రమణ కాలిమీద రాయి పడడంతో గాయపడి నాలుగు రోజుల క్రితం చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చేరాడు. వైద్యులు సోమవారం శస్త్రచికిత్స చేయాలని తెలిపారు. అయితే సోమవారం నర్సు ఇంజక్షన్ ఇచ్చిన కొద్ది సేపటికే రమణ ప్రాణాలు కోల్పోయాడు. ఇంజక్షన్ ఇచ్చిన వెంటనే శరీరం గట్టిపడి శ్వాస ఆగిపోయిందని బంధువులు ఆరోపించారు. ఈ ఘటనతో ఆసుపత్రి ప్రాంగణంలో ఉద్రిక్తత నెలకొంది. బంధువులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ డాక్టర్ల నిర్లక్ష్యమే రమణ మరణానికి కారణమని ఆరోపిస్తున్నారు. దీంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రమణ, తహసీల్దార్ పత్తి శ్రీనివాసులు నంద్యాల ప్రభుత్వానికి చేరుకొని విచారించారు. ఘటనపై ఆసుపత్రి అధికారులు విచారణ నిర్వహిస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పీజీఆర్ఎస్ దరఖాస్తులను

నాణ్యతతో పరిష్కరించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీతకాల పరిమితిలోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో డిఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొని అర్జీలు స్వీకరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన ప్రతి అర్జీని జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న అంశాలను కూలంకషంగా పరిశీలించి, సరైన రీతిలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాల్సిన 2,017, రీ ఓపెన్ అయిన దరఖాస్తులు 539 ఉన్నాయని, గడువు ముగిసే వరకు వేచి చూడకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ఫీడ్ బ్యాక్ స్వీకరణ తక్కువ శాతం ఉందని వేగవంతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల తహసీల్దారులను ఆదేశించారు. అన్ని సంక్షేమ హాస్టళ్ళు, స్త్రీ శిశు సంరక్షణ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత క్షేత్రాధికారులు తనిఖీలు నిర్వహించి సంబంధిత ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సాంఘిక,సంక్షేమ హాస్టళ్ళు, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్ళలో తనిఖీలు నిర్వహిస్తూ లోపాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు సోమవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్‌పై అవగాహన కార్యక్రమం వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్స్ అములులోనికి తెచ్చారని తెలిపారు. డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ జీఎస్టీ రేట్లు తగ్గించడం వల్ల వ్యవసాయ రంగ ఉత్పత్తుల సామాగ్రి ధరలు, మెడిసిన్స్ ధరలతో పాటు ,పాల ఉత్పత్తుల పదార్థాల ధరలు చాలా తగ్గించబడ్డాయని తెలిపారు. డాక్టర్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యకు సంబంధించి నటువం టి ప్రొడక్ట్స్ అనగా నోట్ బుక్స్ పేపర్స్ పెన్స్ ప్రింటర్స్ లాప్టాప్స్ మొదలైనటువంటి ధరలు బాగా తగ్గాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో భాస్కర్ రెడ్డి, నరేంద్ర రెడ్డి ,కృష్ణ దాస్ , భాస్కర్ నాయక్ , లక్ష్మీదేవి ,అన్నపూర్ణ,రమణారెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

యాగంటి క్షేత్రాన్ని దర్శించుకున్న దక్షిణ కొరియా దేశస్తులు

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్ : యాగంటిలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామిని దక్షిణ కొరియా దేశస్తులు సోమవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు విదేశీయులను శ్రీ ఉమామహేశ్వర స్వామి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలను వారికి అందజేసి ఆశీర్వదించారు. యాగంటి క్షేత్రం చరిత్రను విదేశీ పర్యాటకులకు వివరించారు. ఆలయ విశిష్టత గురించి తెలుసుకున్న దక్షిణకొరియా పర్యాటకులు యాగంటి క్షేత్రం బ్యూటిఫుల్ టెంపుల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దక్షిణ కొరియా దేశస్తులు, యాగంటి పల్లె మౌళీశ్వర్ రెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

రైతులను తక్షణమే ఆదుకోవాలి

విశాలాంధ్ర - పాములపాడు: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారికి నష్టపరిహారం అంచనా వేసి వెంటనే ఆదుకోవాలని కోరుతూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల రైతు సంఘం అధ్యక్షుడు కోట్ల.నాగేశ్వర్ రెడ్డి, వైయస్సార్ మండల రైతు విభాగం అధ్యక్షులు పి.అంబయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి టి.వెంకటేశ్వరరావు, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.స్వామన్నలు, రైతులతో కలిసి తహసిల్దార్- జి.సుభద్రమ్మకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు ఒక ఎకరానికి రూ.40 వేలు పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆనంద్ గౌడ్, బాలయేసు,కే.ప్రతాప్,గాలి గౌడు, రామమూర్తి యాదవ్, తిమ్మయ్య, కె.ఏసేపు,ఆయా గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పాఠశాల విద్యార్థిని జయకేతనం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ లో ఇంటర్ ఫస్టియర్ బైపిసి విద్యార్థిని లక్ష్మి శాంతి రాష్ట్రస్థాయి రన్నింగ్ రేస్‌లో ప్రథమ స్థానంలో నిలిచారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు నందు రాష్ట్రస్థాయి జూనియర్ ఇంటర్ డిస్టిక్ అథ్లెటిక్ పోటీలను నిర్వహించారు.2025సం అండర్ -16 బాలికల విభాగం 600 మీటర్ల రన్నింగ్ రేస్ లో పాల్గొన్న లక్ష్మీ శాంతి అత్యున్నత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. లక్ష్మి శాంతి మిడ్ లే ఈవెంట్‌లోను రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. రెండు విభాగాలలో అత్యున్నత ప్రతిభా కనబరిచిన లక్ష్మీ శాంతి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి తెలిపారు. త్వరలోనే జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలు ఒరిస్సాలో జరుగుతాయని అందులో లక్ష్మీ శాంతి పాల్గొంటారని తెలిపారు. లక్ష్మీ శాంతి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించడానికి కృషిచేసిన టీమ్ ను అభినందించారు. రన్నింగ్ రేస్‌లో అత్యున్నత ప్రతిభా కనబరిచిన లక్ష్మీ శాంతిని ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు. జాతీయస్థాయిలో కూడా జయకేతనం ఎగిరివేసి మోడల్ స్కూల్‌కు, జిల్లాకు రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. గుర్రప్ప, గంగాదేవి, రాధా రాణి, అరుణ,మధుసూదనరావు, పరమేష్, మల్లికార్జున తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్టు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో పేకాట ఆడుతున్న 9మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.10వేల 100 నగదు స్వాధీనం చేసు కోవడం జరిగిందని ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. సోమవారం ఆయన వివరాల మేరకు నక్కల దిన్నె గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 9 మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నగదు, పేకాటముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

గ్రంధాలయానికి పుస్తకాల వితరణ

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలోని గ్రంథాలయానికి టీచర్ చంద్రమౌళి సోమవారం పుస్తకాలు బహుకరించారు. పాఠకులకు ఉపయోగపడే సుమారు 35 పుస్తకాలను బహుకరించారు. గ్రంథాలయాధికారిని సుమలత పుస్తకాలు బహుకరించిన టీచర్‌ను అభినందించారు.

ఎంపీపీఎస్‌కు స్వచ్ఛంద అవార్డు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని ఉమ్మాయిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల (ఎస్టి)కు స్వచ్ఛంద అవార్డు లభించినట్లు మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ కలాం సోమవారం తెలిపారు. స్వచ్ఛంద అవార్డును జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామయ్య, తాము పాల్గొని కలెక్టర్ చేతుల మీదుగా తీసుకున్నామన్నారు. పాఠశాల స్వచ్ఛతకు పరిశుభ్రతకు పాటుపడిన ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎంఈఓ ధన్యవాదాలు తెలిపారు.

ద్విచక్ర వాహనం దగ్ధం

విశాలాంధ్ర - చాగలమర్రి : షార్ట్ సర్క్యూట్‌తో ఓ బైక్ దగ్ధమైంది. పట్టణంలోని మైన్ బజార్ వీధికి చెందిన ముల్లా సర్ఫరాజ్ అనే యువకుడు తన ఇంటి వద్ద నుంచి తన కూతురును ట్యూషన్‌లో వదిలేందుకు తన పల్సర్ బైక్‌ను స్టార్ట్ చేయుచుండగా కార్బెటర్ నుండి షార్ట్ సర్క్యూట్ వచ్చి ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. అప్పటికే గమనించిన సర్ఫరాజ్ బైక్‌ను వదిలేసి దూరంగా వెళ్లాడు. దీంతో స్థానికులు ఇసుక,నీరు చల్లి మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది.

ఆదర్శ పాఠశాలకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని తువ్వ పల్లి తిప్ప ఆదర్శ పాఠశాలకు జిల్లా స్థాయి స్వచ్ఛ పాఠశాల అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని మున్సిపల్ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్వచ్ఛ పాఠశాల అవార్డును ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, శానిటేషన్, హైజీన్ పరిరక్షణలో విశేష పాత్ర పోషించినందుకు గాను జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం జిల్లా విద్యా ఉన్నతాధికారులకు, మండల ఉన్నతాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బైక్ అదుపు తప్పి యువకుడు మృతి

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్: నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందివర్గం పోలీష్ స్టేషన్ పరిధిలోని నందవరం గ్రామం సమీపంలో ఉన్న మలుపు వద్ద అదుపు తప్పి ఎస్సార్ బీసీ కాలువలో పడి చాకలి నరేష్ (20) మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. నందివర్గం ఎస్సై వెంకటసుబ్బయ్య కథనం మేరకు, నందివర్గం గ్రామానికి చెందిన మృతుడు నరేష్ చెరువుపల్లెలో పెళ్లి చూసుకొని తిరిగి స్వగ్రామానికి బైక్‌పై వస్తూ చెరువుపల్లె - నందవరం గ్రామాల మధ్య ఉన్న మలుపు వద్ద బైక్‌పై వస్తూ అదుపు తప్పి ఎస్ఆర్బీసీ కాలువలోకి దుసుకపోవడం జరిగింది. ప్రమాదంలో నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న నందివర్గం పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం నరేష్ మృతదేహాన్ని బనగానపల్లె ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నందివర్గ ఎస్సై వెంకటసుబ్బయ్య విలేకరులకు తెలిపారు.

సేవా కార్యక్రమాలతో గుర్తింపు

జాతీయ స్థాయిలో నంద్యాలకు గర్వకారణం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గాంధీ ఇన్‌స్పిరేషనల్ అవార్డు 2025 కార్యక్రమంలో నంద్యాల జనసేన పార్టీ నాయకులు రాచమడుగు చందు, సుందర్‌లు జాతీయ స్థాయి సేవా పురస్కారం అందుకున్నారు. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా అందజేశారు. పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్, జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని తెలుగు విశ్వ విద్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. దేశవ్యాప్తంగా సమాజ సేవలో విశేష కృషి చేసిన 15మంది వ్యక్తులను ఈ సందర్భంగా గౌరవించారు. అందులో ఆంధ్రప్రదేశ్ తరఫున సేవా నిబద్ధత, సాత్వికతతో ముందంజలో ఉన్న రాచమడుగు చందు, సుందర్‌లకు ఈ గౌరవం లభించడం నంద్యాల ప్రాంతానికే గర్వకారణం. సేవాభావంతో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటామంటూ చందు, సుందర్‌లు తెలిపారు.జాతీయ స్థాయి అవార్డు అందుకోవడం గౌరవంగా భావిస్తున్నామని, యువతలో సేవా స్ఫూర్తిని నింపేందుకు ఇది ప్రోత్సాహకర ఘట్టమన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని పలువురు ప్రముఖులు, సామాజిక సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఒకే ఒక్కడు..

విశాలాంధ్ర - హొళగుంద: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో అధికారులు అధిక సంఖ్యలో హాజరు కాలేక పోయారు. మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ మాత్రమే ఒకే ఒక్కడిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ నేరుగ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ టీవీ పనిచేయకపోవడంతో అధికారులు లేక స్పందన కరువైందని సీపీఐ మండల కార్యదర్శిమారెప్ప ఆరోపించారు. సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో మండలంలోని అధికారులందరూ తప్పకుండా హాజరు కావలసి ఉండగా కేవలం వ్యవసాయ అధికారి మాత్రమే హాజరయ్యారు. మధ్యాహ్నం 12 గంటలైనా ఏ ఒక్కరు హాజరు కాలేదు. వీడియో కాన్ఫరెన్స్ టీవీ పని చేయక పోవడంతో అధికారులు తమ సెల్‌ఫోన్‌లో లింకులను చేసుకొని వీడియో కాన్ఫరెన్స్‌లో హాజరు అయ్యారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కేవలం బొమ్మలం మాత్రమే తిరిగాయి. ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం ఇంత నిర్లక్ష్యంగా నిర్వహిస్తే ఎలా అని అధికారులను ప్రజలు ప్రశ్నించారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి, వీడియో కాన్ఫరెన్స్ టీవీని సక్రమంగా పని చేసేలా చూడాలని, మండలంలోని అధికారులు అందరూ అధిక శాతం హాజరయ్యేలా చూడాలని ప్రజలు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. హాజరు పుస్తకంలో కొందరు అధికారులు సంతకాలు చేసి, తమ పని అయిపోయినట్లు వెళ్లిపోయారు.

వైద్య కళాశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వైద్య కళాశాలలను - ఆసుపత్రులను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్న ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. సోమవారం ఐక్యవేధిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. అంతకు ముందు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వ హించారు. ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎం.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ఉద్దేశించి ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కె.రామాంజనేయులు, సీఐటీయూ నాయకులు పి.రాధాకృష్ణ, ఏఐటీయూసీ నాయకులు ఎన్.మనోహర్ మాణిక్యం, పీటీపీ నాయకులు భార్గవ్, ఎస్‌డీపీఐ నాయకులు జహంగీర్, ఏడీఎస్ఓ హరీస్వర రెడ్డి, డీటీఎఫ్ నాయకులు సుబ్బారాయుడు, జనవిజ్ఞాన వేదిక కె.శేషాద్రి రెడ్డి, ప్రజాపరిరక్షణ సమితి నాయకులు డేవిడ్, ప్రజా నాట్యమండలి నాయకులు వి.నాగరాజు, కె.శివ నాగిరెడ్డి, జయన్న, ఎం.బీసన్న, ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి సేవాసమితి సభ్యులు వెంకట్రామిరెడ్డి, రైతుకూలీ సంఘం నాయకులు సుంకన్న రాయలసీమ సాగునీటి సమితి నాయకులు వాడాల శేఖర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ప్రైవేట్ రంగంలోని ఆసుపత్రులన్నీ కేవలం లాభాపేక్షతోనే వైద్య సేవలు అందిస్తాయని, ప్రజలకు రానున్న కాలంలో వైద్యం అందక తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికే కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్ కార్పొరేట్లకు అప్పగించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేశాయని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ రంగానికి అప్పగించే ఆలోచన తక్షణమే విరమించుకొని యధావిధిగా ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని తక్షణమే ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలో విద్య వైద్యం అందించే ప్రాథమిక హక్కులను కాలరాస్తూ తీసుకున్న ప్రభుత్వం తీసుకున్న ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించారు. పొరుగు దేశాల్లో పాలకుల ప్రజావ్యతిరేక నిర్ణయాలను ఆగ్రహంతో తిరుగు బాటు చేసి పాలకులను గద్దెదించిన విషయాలను విస్మరించరాదని, ఇప్పటికైనా ప్రభుత్వం తన ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించు కోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మట్టి మిద్దె కూలి చిన్నారి మృతి

విశాలాంధ్ర - మంత్రాలయం: మండలంలోని మాధవరం గ్రామంలో మట్టం మీద కూలి చిన్నారు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు గోనెగండ్ల మండలం గంచెల్లి గ్రామానికి చెందిన బోయ రామంజి మహేశ్వరి కూతురు లలిత (5) మాధవరంలోని మహేశ్వరిల తల్లిదండ్రుల దగ్గర లలితాను అక్కడే పెంచుతూ స్కూళ్లకు పంపించేవారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో లలితతో పాటు వారి అవ్వ, తాతలు నిద్రిస్తుండగా మూడు రోజుల కిందట కురిసే వర్షానికి మట్టమిద్దె ఒక్కసారిగా కూలి కింద పడడంతో నిద్రిస్తున్న లలిత అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఇంటిలో పెంచుకున్న పోటీలు చనిపోయాయి. చిన్నారి మృతి చెందడంతో కుటుంబీకులు కన్నీరు, మున్నీరు అయ్యారు.

అగ్రహారం గ్రామంలోని ఇంట్లో చోరీ..

విశాలాంధ్ర - ఆలూరు: మండలంలోని అగ్రహారం గ్రామంలో దొంగతన ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన పెద్దహ్యాట ఉరుకుందప్ప ఇంట్లో సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు ముదు తోలాల బంగారం, డబ్బు దొంగలించారు. బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగతనానికి సంబంధించిన సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఘటన చోటు చేసుకుంది. పోలీసులు నిందితుల గుర్తింపు కోసం సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. దొంగతనానికి సంబంధించి అన్ని కోణాల్లో ధర్యాంపు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

సమావేశానికి తప్పక హాజరు కావాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమావేశానికి తప్పక హాజరు కావాలని ఎంపీడీవో రాణెమ్మ అన్నారు. సోమవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో రాణెమ్మ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేడు, మంగళవారం, బుధవారం రెండు రోజులపాటు మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అందరూ ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 2025, 2026 సంవత్సరాల ప్రణాళిక కార్యక్రమం ఓన్ సోర్స్ రెవెన్యూ అనే అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి వచ్చే ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, ఆధార్ కార్డు నందు నమోదు చేయబడిన మొబైల్ నెంబర్ వెంట తీసుకు రావాలన్నారు.

పీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు

విశాలాంధ్ర - ఓర్వకల్లు : ఈ నెల 16 న పీఎం నరేంద్ర మోడీ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా సోమవారం నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరిలో గుట్టపాడు వద్ద ఏర్పాట్లను పలువురు మంత్రులు పరిశీలించారు. రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్, రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిలు పాల్గొన్న ఎమ్మెల్సీలు, ఎంపీలు బైరెడ్డి శబరి, బస్తిపాటి నాగరాజు జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదుకు గడువు పెంపు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ఖరీఫ్ సీజన్ సాగుకు సంబంధించిన ఈ క్రాప్ డిజిటల్ సర్వే నమోదు గడువును ఈనెల 25వ తేదీ వరకు పొడగించినట్లు మండల వ్యవసాయ అధికారి సుచరిత తెలిపారు. సోమవారం ఆమె ఈ క్రాప్ నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన గడువు లోగా చాలా మంది రైతులు తమ పంటలను నమోదు చేసుకోలేక పోయారన్నారు. మిగిలిన రైతులందరూ తప్పనిసరిగా తమ పంట వివరాలను రైతు సేవా కేంద్రాల ద్వారా పంటలను నమోదు చేసుకోవాలన్నారు.

సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర - చిప్పగిరి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వరద రాజులు మాట్లాడుతూ జీఎస్టీ 2.0లో విద్యారంగంనకు సంబంధించిన స్టేషనరీ, పలు వస్తువులు, యంత్రాలు, వాహనాలు యంత్ర పరికరాలపై భారీగా పన్ను ఉపశమనం కలిగిందన్నారు. విద్యార్థులకు సంబంధించిన పాఠ్య పుస్తకాలపై ఎలాంటి పన్ను లేదన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ ప్రస్తుతం రెండు స్లాబులకు కుదించిందన్నారు.

హనుమాపురంలో గ్రామసభ

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి అధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టీడీపీ నాయకులు బీపీ ఈరన్న, రాజశేఖర్‌లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పనలో భాగంగా గ్రామంలో మంచినీటి సదుపాయాలు, సీసీ రోడ్లు వేయాలని కోరారు. గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఉపాధి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జీఎస్టీ ఫలాలు అందరికీ అందాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా, దేశ ప్రజల అభ్యున్నతి కొరకు తగ్గించిన జీఎస్టీ ఫలాలు అందరికీ అందాలని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం క్లస్టర్ యూనివర్సిటీలో జీఎస్టీపై అవగాహన కార్యక్రమాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీలో జీఎస్టీ తగ్గింపుపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. క్లస్టర్ యూనివర్సిటీ డిగ్రీ కళాశాలలైన కేవీఆర్, సిల్వర్ జూబ్లీ, ప్రభుత్వ పురుషుల కళాశాలలో జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ డీన్స్ డాక్టర్ కె.నాగరాజ్ శెట్టి, డాక్టర్ మహమ్మద్ వాహీజ్, డాక్టర్ అక్తర్ భాను, క్లస్టర్ యూనివర్సిటీ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ బాలసుబ్రమణ్యం, క్లస్టర్ యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అతివృష్టితో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- నష్టపరిహారంగా ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శిబి. గిడ్డయ్య

విశాలాంధ్ర - ఆదోని: కర్నూలు జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఎకరాకు రూ.50 వేలు ప్రకారం నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ, ఏపీ రైతు సంఘం పిలుపు మేరకు సీపీఐ పట్టణ, మండల కార్యదర్శులు వీరేష్, కల్లుబావిరాజు అధ్యక్షతన తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బి.గిడ్డయ్య మాట్లాడుతూ గత రెండు నెలలుగా నిలవధికంగా భారీ వర్షాలు కురవడంతో లక్షలాది ఎకరాల్లో రైతులు పంటలను నష్టపోవాల్సి వచ్చిందన్నారు. పొలాల్లో నీరు చేరడంతో ఉల్లి, టమోటా, పత్తి, వేరుశనగ, ఆముదం, కొర్ర, కంది, జొన్న, సజ్జ లాంటి తదితర పంటలు పొలాల్లోనే చెట్లు కుళ్ళిపోయి రైతులకు ఆవేదనను మిగిల్చాయని అన్నారు. రైతులు పండించిన ఉల్లి పంటలకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని, ఉల్లి రైతులు ఎకరాకు రూ.1.50 లక్షలు పెట్టి వ్యవసాయం చేసి దిగుబడులకు ధరలు లేక రోడ్లపై పారివేయాల్సిన దుస్థితి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉల్లికి గిట్టుబాటు ధర క్వింటాలకు రూ.3 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే 37.9శాతం వర్షం అధికంగా రావడంతో అతివృష్టి వల్ల జిల్లా వ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో నష్టపోయిన రైతులు వివరాలు తీసుకొని జిల్లాను కరువు జిల్లా కింద ప్రకటించి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఫసల్ బీమా వాతావరణ బీమా పంటల ఇన్సూరెన్స్ పూర్తి స్థాయిలో వర్తింపజేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టా లన్నారు. వ్యవసాయం కోసం రైతు బ్యాంకు ల్లో తీసుకున్న పంటప్పులన్నీ మాఫీ చేయా లని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్య నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గంగన్న, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓపీ నాగరాజ్, పట్టణ కార్యదర్శి వెంకన్న, నాయ కులు బసాపురం గోపాల్, విజయ్ కుమార్, ఈరన్న, శ్రీరామ్, నరసిం హులు, రామకృష్ణ, కుమార్, శేషప్ప, గుడిసే ఈరన్న, మునిస్వామి, శంక రయ్య, సోమశేఖర్ రెడ్డి, హసేన్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు: ఈ ఏడాది ఖరీఫ్‌లో అధిక వర్షాలతో నష్టపోయిన పంటకు ఎకరాకు రూ.50 వేల నష్ట పరిహారం ప్రభు త్వం మంజూరు చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ, రైతుసంఘం ఆధ్వర్యంలో కల్లూరు, కర్నూలు రూరల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నగర సహాయ కార్యదర్శులు డి.శ్రీనివాసరావు, సి.మహేష్‌ల అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. కె.జగన్నాథం, రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ ఈ ఏడాది ముందుగానే కురిసిన వర్షాలత్లో రైతులు పంటలు సాగు చేశారన్నారు. పత్తి, ఉల్లి, టమోటో పంటలు అధిక వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతినడమే కాకుండా గిట్టుబాటు ధరలు లేక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో పంటలను పరిశీలించామన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు వెంకటేష్, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న, బీసన్న, భద్రకుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాబీర్ బాష అన్నారు. సోమవారం ఏఐవైఎఫ్ కార్యాలయంలో ఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి దస్తగిరి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమన్న, సాబీర్ బాష, పట్టణ కార్యదర్శి వీరేష్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించాలని, రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో ప్రభుత్వం తీసుకున్న వైద్య కళాశాలల పీపీపీ విధాన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల న్నారు. పీపీపీ విధానం అమలు చేస్తే వందలాది మంది ప్రతిభగల, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య దూరమౌతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తే, అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి 14 మెడికల్ కళాశాలలకు శంకుస్థాపన చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక పీపీపీ విధానాన్ని తీసుకొచ్చి వైద్య కళాశాలలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. దీనివల్ల కేవలం నష్టపోయేది విద్యార్థులు మాత్రమే కాదు, అనేకమంది పేద వర్గాల ప్రజలు ఉచిత వైద్యానికి దూరమవుతారన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, శ్రీకాంత్, శేఖర్, శివ, మోహన్, వంశీ, సురేష్, గురు, నాగరాజ్, వీరేంద్ర, అర్జున్, హనుమేష్, మహేంద్ర, అఖిల్, జశ్వంత్, సాయి ఈశ్వర్, విష్ణువర్ధన్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

బొప్పాయి పంట సాగు చేసిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర -గోనెగండ్ల: అధిక వర్షాల వల్ల బొప్పాయి పండ్ల తోటల రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. బొప్పాయి చెట్టు అధిక నీరుతో ఎర్రబారి ఎండి పో తుంది. దాదాపు ఒక ఎకరాకు పెట్టు బడి ఖర్చు రూ.50 వేల వరకు వస్తుంది. మండలంలో దాదాపు 500 ఎకరాల బొప్పాయి పండ్ల తోట లు సాగు చేశారు. అధిక వర్షాల వల్ల నీరు నిలిచి, బొప్పాయి పండ్ల తోటల చెట్టు ఎండి పోతున్నాయి. గోనెగండ్ల గ్రామంలో దొరబాబు నాయుడు అలియాస్ బోయ రంగస్వామి అనే రైతు మూడు ఎకరాలలను కౌలుకు తీసుకొని, బొప్పాయి పండ్ల తోటలు సాగు చేశాడు. ఒక్కొక్క ఎరరాకు రూ.50 వేల చొప్పున మొత్తం రూ.1.50 లక్షలు డ్రిఫ్ ఇరిగేషన్, పైప్ లైన్‌లకు పెట్టుబడి సుమారు లక్ష రూపాయల ఖర్చు అయింది. చెట్టు ఎర్రబారి ఎండిపోతుండటం తో రైతు చెట్లను నరికి వేశాడు. నష్టపోయిన బొప్పాయి పండ్ల తోటలు రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

అర్జీలను గడువులోగా పరిష్కరించండి : జేసీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు :అర్జీదారుల నుండి వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోపు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఈ కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అర్జీలు పెండింగ్ లేకుండా చూసుకోవాలని, లాగిన్‌లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు చూడాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అజయ్ కుమార్, అనురాధ, జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ కొండన్న జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దాడిని ఖండించిన న్యాయవాదులు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, బీఆర్ గవాయ్ మీద ఓ న్యాయవాది దాడి చర్యను పలువురు న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. సోమవారం కర్నూలు బారు అసోసియేషన్ ప్రెసిడెంట్ వి హరినాథ్ చౌదరి, జనరల్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు, భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రంగనాథ్, జిల్లా కోశాధికారి పి.దస్తగిరిలు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పైన ఇలా దాడి చేయడం చాలా బాధాకర విషయం అన్నారు. ప్రతి న్యాయవాది ఇలాంటి దాడికి పాల్పడడం చాలా సిగ్గుచేటన్నారు. న్యాయవాదులు సహనం కోల్పోయి, ప్రవర్తించ కూడదని ఇలాంటి తెలివిలేని అజ్ఞానుల చర్యను, తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇలాంటి చర్యలు చేయడం చాలా దురదృష్టకరమన్నారు. స్వయం ప్రతిపత్తి కలిగిన న్యాయ వ్యవస్థను కాపాడుకుందామని, ఇలాంటి చర్యలను ఖండిద్దామన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఎంతో ఉపశమనం

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశవ్యాప్తంగా దాదాపు 83 రకాల వస్తువుల ధరలు తగ్గాయని, ఇది ప్రజలకు ఎంతగానో ఉపశమనం కలుగుతుందని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ అన్నారు. సోమవారం ఆయన నాగిరెడ్డి కాలనీ, టెలికాం నగర్ కాలనీల్లో వాణిజ్య దుకాణాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆ సందర్భంలో ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ప్రజల పొదుపు గణనీయంగా పెరుగుతుందని, గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ వ్యవస్థను ఇప్పుడు రెండు స్లాబులకు సరళీకరించడం వ్యాపార వర్గాలకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల కింద 47 శాతం నిత్యావసర వస్తువులు పన్ను మినహాయింపు పొందడం సాధారణ ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణల వల్ల దాదాపు రూ.2 లక్షల కోట్ల ప్రజా ధనం మార్కెట్‌లోకి ప్రవహించనుందన్నారు. కార్యక్రమంలో ఆర్వోలు జునైద్, వాజిద్, ఆర్ఐ రాజు, రసూల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన దేవరగట్టు బన్నీ ఉత్సవం

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలోని నేరనికి దేవరగట్టు బన్నీ ఉత్సవాలు మాళమల్లేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలు సోమవారం నేరానికిగ్రామానికి చేరుకోవడంతో ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. గత నెల 27న స్వామివారికి కంకణ దారుణం చేసి రెండో తేదీన బన్నీ ఉత్సవం ఘనంగా జరిగింది. అలాగే మూడో తేదీన భవిష్యవాణి కార్యక్రమం నాలుగో తేదీన రథోత్సవం ఘనంగా జరిగాయి. ఐదో తేదీన గొరవయ్యల ఆటలు, గోలుసు తెంపుట, కంకణా కంకణా విసర్జన కార్యక్రమాలు జరిగాయి. మాల మల్లేశ్వర ఉత్సవమూర్తులను మూడు గ్రామాల పెద్దలు ఆధ్వర్యంలో బీరప్ప డోలు, మేళ తాళాలతో ఊరేగిస్తూ స్థానిక ఆంజనేయ గుడి వరకు భక్తులు తీసుకొచ్చి పురవీధుల్లో తిరిగారు. ఉత్సవమూర్తులకు భక్తులు, ప్రజలు పూలహారాలు వేసి, కొబ్బరికాయ కొట్టి, పసుపు బండారాన్ని అంటించి మంగళహారతితో పూజించారు. ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

అర్హత ఉన్న ఆటో డ్రైవర్‌లకు వాహన మిత్ర పథకం వర్తింపజేయాలి

విశాలాంధ్ర - పత్తికొండ: అర్హత ఉన్న ఆటో డ్రైవర్లు అందరికీ వాహన మిత్ర పథకం నిధులు జమ చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, సీపీఐ మండల కార్యదర్శి యు.కారుమంచి డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ నాయకులు ఎంపీడీవో కవితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాహన మిత్ర పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున జమ చేస్తామని చెప్పి, వివిధ రకాల నిబంధనలు సాకు చూపి, అర్హత ఉన్న ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం నిధులు మంజూరు చేయలేదన్నారు. ఎలాంటి షరతులు విధించకుండా వాహన మిత్ర పథకంను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి పెద్ద ఈరన్న, ఏఐటీయూసీ నాయకులు మాదన్న, రాజప్ప, ఆటో యూనియన్ నాయకులు మొలగవల్లి రమేష్, హొసూర్ రమేష్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

పర్యాటక బెలుం గుహలను కాపాడండి

- అక్రమ మైనింగ్‌తో దెబ్బతింటున్న పర్యాటక ప్రాంతం
- చర్య తీసుకోవాలంటూ జనసేన నాయకులు డిమాండ్

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: అక్రమ మైనింగ్‌తో పాటు బ్లాస్టింగ్లతో ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బెలుం గుహలు ప్రమాదకరంలో పడ్డాయని బనగానపల్లి నియోజకవర్గం జనసేన నాయకులు భాస్కర్ అన్నారు. సోమవారం ఆయన జనసేన నాయకులతో కలిసి బెలుం గుహలను సందర్శించి అనంతరం గుహల పరిసరా ప్రాంతంలో చేపట్టిన మైనింగ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెలూన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెలుం గుహల చుట్టుపక్కల జరుగుతున్న అక్రమ మైనింగ్ తో పాటు బ్లాస్టింగ్‌లతో గుహలు ప్రమాదపుటంచన ఉన్నాయన్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నార న్నారు. ఆసియా ఖండంలోనే రెండో స్థానంలో ఉన్న బెలుం గుహలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. దేశ విదేశాల నుండి గుహల అందాన్ని చూడడానికి వేలాది మంది పర్యాటకులు వస్తున్నారని బ్లాస్టింగ్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. చుట్టుపక్కల మైనింగ్ కార్యకలాపాలు సాగుతుండడంతో బ్లాస్టింగ్ జరిగినప్పుడల్లా గుహలు కనిపిస్తున్నాయని, అప్పుడప్పుడు గుహల పైభాగం నుండి మట్టి రాళ్లు పడుతున్నాయన్నారు. పూర్వం 6000వేల సంవత్సరాల కిందట గుహలలో బౌద్ధులు వాడిన పాత్రలు వస్తువులు లభించాయని వాటిని అనంతపురం పురావస్తు ప్రదర్శనలో ఉన్నాయన్నారు. గుహలను కాపాడుకునేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గుహల దుస్థితిని రాష్ట్ర రహదారులు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకువెళ్లి గుహల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కొలిమిగుండ్ల, అవుకు జనసేన మండల నాయకులు పృధ్విరాజ్, అజిత్ రెడ్డి జన సైనికులు హెూసన్న, సందీప్, వినయ్, ఓనాథ,పకీర తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా నిల్వలు స్వాధీనం

విశాలాంధ్ర - కోడుమూరు: పట్టణంలో అనుమతి లేకుండా నిల్వ చేసిన భారీ బాణసంచా సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం స్థానిక కొత్త బస్టాండ్ ప్రాంతంలో పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించి, పెద్ద మొత్తంలో తపాసులు, రాకెట్లు, చక్రాలు, బాంబులు తదితర బాణసంచా వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై డి.ఎర్రిస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, డీఎస్పీ బాబుప్రసాద్ ఆదేశాల మేరకు దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో అనధికారికంగా బాణసంచా నిల్వ చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. క్రాకర్స్ లైసెన్స్‌లేని వ్యాపారులు బాణసంచా నిల్వ చేయకూడదని, విక్రయించ కూడదని హెచ్చరించారు. క్రాకర్స్ సేల్స్ లైసెన్స్ కలిగిన వారు తమ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. దాడుల్లో లైసెన్సు లేకుండా నిబంధ నలను అధిక్రమించి భారీగా నిర్వహించిన బాణసంచా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న బాణసంచా నిల్వల విలువ సుమారు రూ.4 లక్షలు ఉంటుందని ఎస్సై తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

డ్రైనేజీ లేక విద్యార్థులకు అవస్థలు

విశాలాంధ్ర - హెూళగుంద: హెూళగుంద జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రహరీ గోడ పక్కనే ప్రవహించే డ్రైనేజీ మురికి నీటి వల్ల విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. మురికి నీటితో పాటు ఫిల్టర్ బెడ్ పూర్తిగా నిండితే నీరు డ్రైనేజీలు ప్రవహిస్తాయి. రాతీకట్టడం ద్వార డ్రైనేజ్ నిర్మించకపోవడంతో మట్టిలో నీరు ప్రవహిస్తున్నాయి. మట్టి డ్రైనేజ్ కావడంతో భారీ వర్షానికి పూడికతో నిండిపోయిమురికి నీరు దుర్వా సనగా ఉంటాయని విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం తెలిపారు. డ్రైనేజీలో విషపురుగులు సంచరిస్తున్నాయన్నారు. డ్రైనేజ్ కంపు వల్ల భరించలేక పోతున్నామని కొందరు ఉపాధ్యాయులు తెలిపారు. డ్రైనేజీలో పందులు విచ్చలవిడిగా తిరుగు తున్నయని విద్యార్థులకు డెంగు, మలేరి యా వ్యాధి సోకితే ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులను ప్రజలు ప్రశ్నించారు. మురికినీటి వల్ల విద్యార్థుల ఆరోగ్యాలు పాడవుతున్నా యని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని సీసీ, డ్రైనేజీ నిర్మిస్తే నీరు నిల్వ ఉండకుండా ఉంటాయని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజీఆర్ఎస్ నిర్వహించారు. అర్జీదా రుల నుండి 19 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకు ంటామని కమిషనర్ తెలిపారు. అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య పాల్గొన్నారు.

సూపర్ జీయస్టీ, సూపర్ సేవింగ్స్ అవగాహన

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : స్థానిక బి.క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో సూపర్ జీయస్టీ - సూపర్ సేవింగ్స్, జీఎస్టీ 2.0 ప్రయోజనాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ అసి స్టెంట్ కమిషనర్ వై.శైలజ, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఎంకే ఎంఎల్ గాయత్రి ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ షణ్ముఖేష్ ప్రసంగించారు. ఫైనాన్స్, బిజినెస్ టెక్నాలజీలో నైపుణ్యం పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్య క్రమంలో కళాశాల లెక్చరర్స్ రామకృష్ణ, మల్లికార్జున, విజయ శేఖర్, కృష్ణ మోహన్, జబీన్ అక్తర్, సుజాత, పార్థసారథి పటేల్, లక్ష్మి, ఉల్గోజి రావు, చిన్న మల్లేశ్వరుడు శ్రీధర్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్ : మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన ఉమా మహేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారి పల్లకీ సేవ ఘనంగా జరిగింది. ఆలయంలో కొలువైన ఉమామహేశ్వర స్వామికి ఉదయం అభిషేకాలు, అర్చనలు నిర్వ హించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను పల్లకీలో కొలువుదీర్చి పల్లకీ సేవ చేశారు. ప్యాపిలికి చెందిన కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కుటుంబ సభ్యులు నేడు స్వామి వారి ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ.10వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి పాండురంగారెడ్డి, యాగంటి పల్లె మౌళీశ్వర రెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేశ్వరరెడ్డి, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ తల్లిని పరామర్శించిన మంత్రి దంపతులు

విశాలాంధ్ర - బనగానపల్లె: నంద్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మంత్రి వ్యక్తిగత సహాయకులు (డ్రైవర్) రమణ తల్లి లక్ష్మీదేవిని రాష్ట్ర రోడ్లు, భవనాలు పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి పరామర్శించి యోగ క్షమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి లక్ష్మీదేవి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య సహాయం అందించాలని కోరారు.

జీఎస్టీని సద్వినియోగం చేసుకొని ప్రజలు లబ్ధి పొందాలి : జేసీ డాక్టర్ బి.నవ్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తగ్గించిన జీఎస్టీని ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య ప్రజలను కోరారు. సోమవారం ఉదయం బళ్ళారి చౌరస్తా దగ్గర ఎస్ఏపీ క్యాంప్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ తగ్గింపు ప్రదర్శనను జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అక్కడ ఏర్పాటు చేసిన కార్, ట్రాక్టర్, మోటార్ సైకిల్, స్కూటీ, ఔషధ స్టాల్, బుక్ స్టాల్, ఎలక్ట్రానిక్ గూడ్స్, టూత్ పేస్ట్, బ్రష్, షాంపు ఆయిల్ తదితర స్టాల్స్‌ను పరిశీలించి ఒక్కో స్టాల్ నందు ఎంత శాతం జీఎస్టీ తగ్గిన వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆ తర్వాత అక్కడ చేరిన వారితో మాట్లాడుతూ పెన్సిల్, ఎరేజర్, క్రేయాన్స్, గ్లోబ్, బుక్స్, మ్యాప్స్ పై అంతకుమునుపు ఉన్న 12 శాతం జీఎస్టీని పూర్తిగా తీసివేసి ఇప్పుడు ఏమీ లేకుండా చేశారన్నారు. జీఎస్టీ తగ్గింపుపై పూర్తి అవగాహన ప్రజలు కలిగి ఉండాలని, ఈ ప్రదర్శన ముఖ్య ఉద్దేశమని జీఎస్టీ తగ్గించని దుకాణదారులకుపై ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవ సమావేశానికి జాయింట్ కమిషనర్ కమర్షియల్ టాక్సెస్ నీరజ, జిల్లా సప్లై అధికారి రాజా రఘువీర్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై వెంకట రాముడు, ఎస్ఏపీ క్యాంపు డీఎస్పీ మహబూబ్ బాష, అపోలో మెడికల్ సిబ్బంది, ట్రాక్టర్, కార్, మోటార్ సైకిల్ షోరూం ప్రతినిధులు, బుక్ స్టాల్, వివిధ వ్యాపారస్తుల యాజమాన్యాలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అంధులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి : మాజీ సర్పంచ్

విశాలాంధ్ర - బనగానపల్లె: అంధులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బీసీ గుర్రెడ్డి కాలనీలో అంధులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఒక్కొక్కరికి రూ.700 చొప్పున 200 మందికి బిసి రాజారెడ్డి సొంత డబ్బులతో పింఛన్ పంపిణీ చేశారు. ముందుగా కీ.శే. బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మ దంపతులు, కీ.శే. బీసీ బాలతిమ్మారెడ్డిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ మా తండ్రి కీ.శే.బీసీ గుర్రెడ్డి జ్ఞాపకార్థం 2009 అక్టోబర్‌లో అంధులకు పింఛన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించామన్నారు. 16 ఏళ్లుగా ప్రతినెల ఒకటో తేదీనే సొంత డబ్బులతో వారికి పింఛన్ అందిస్తున్నామన్నారు. నేటితో పింఛన్ల పంపిణీ కార్యక్రమం 17లోకి అడుగు పెట్టిందన్నారు. గత నెల వరకు 160 మంది అంధులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున పింఛన్ అందించామని, నేటి నుంచి అదనంగా రూ.200 పెంచి 200 మందికి ఒక్కొక్కరికి రూ.700 చొప్పున పింఛన్ పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అంధులంటే చిన్నచూపు చూడటం తగదన్నారు. బనగానపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు, ప్రాంతాలకు అతీతంగా బీసీ రాజారెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, ఇస్మాయిల్ ఖాన్, భరతుడు, టీఎస్ఆర్ రెడ్డి, ప్రసాదయ్య, గుండం నాగేశ్వర రెడ్డి, బొబ్బల మహేశ్వర్ రెడ్డి, బలరామయ్య,ఖాదర్, అందులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ లీక్, నలుగురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర -వెల్దుర్తి: మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో ఆదివారం అర్ధ రాత్రి గ్యాస్ లీకైన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి కాలిన గాయాలు అయ్యాయి. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బండ నాగరాజుకు భార్య సువర్ణ, తొమ్మిదేళ్ల అనిల్, మూడేళ్ల చరణ్‌లు ఉన్నారు. వీరికి గ్రామం మధ్యలో రత్నాపల్లికి వెళ్లే దారిలో ఒక చిన్న ఇల్లు ఉంది. చుట్టూ గోడలు కట్టుకొని పై కప్పు రేకులు వేసుకొని అందులోనే ఉన్నారు. ఇటీవలె దసరా పండుగ జరుపుకొని ఆసంతోషంలో నుంచి ఇంకా తేరుకోక ముందే వారి ఇంట్లో ఉండే గ్యాస్ సిలిండర్ నుంచి గ్యాస్ లీకై ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. అకస్మాత్తుగా మంటలు ఎగసిపడడంతో ఇంట్లో ఉన్న వస్తువులు చిన్నాభిన్నమయ్యాయి. ఇంటిపై కప్పుకు ఉన్న రేకులు పైకిలేచి యధాస్థితికి చేరుకున్నాయి. గోడ సైతం బీటలు వారింది. ఇంటి బయట ఉన్న అరుగుపై బండలుపగిలి పోయాయి. వారి ఇల్లు ప్రధాన ద్వారంలో ఉన్న రేకుల వాకిలి సైతం బెండయ్యింది. ఇక ఆ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు భార్య, భర్త, ఇద్దరు చిన్నారులు కాలిన గాయాలతో విలవిల లాడారు. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో చుట్టు ప్రక్కల వారు గమనించి వారిని ఇంట్లో నుంచి బయటకు తీసుకువచ్చి 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ అందుబాటులో లేకపోయే సరికి వీరి పరిస్థితిని చూసి చలించి పోయిన గ్రామస్తులు ఆటోలో వీరిని వెల్దుర్తి 20 సీహెచ్‌సీకి తీసుకురాగా అక్కడి నుంచి 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బండ నాగరాజు భార్య ప్రస్తుతం 5 నెలల గర్భిణీ కావడంతో ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపినట్లు బంధువులుతెలిపారు. భర్త, ఇద్దరు పిల్లల పరిస్థితి సైతం ఇబ్బందికరంగానే ఉన్నట్లు సమాచారం. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా గ్యాస్ కంపెనీ వారు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

కోరిన కోర్కెలు నెరవేరడంతో అమ్మవారికి పంచలోహాల ప్రతిమ విరాళం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : మండల పరిధిలోని కరివేన గ్రామంలో కోరిన కోరికలు నెరవేరడంతో భరణాల నాగశేషులు కుటుంబ సభ్యులుతో కలిసి గ్రామంలోని జమ్ములమ్మ అమ్మవారికి పంచల్లోహాలతో కూడిన అమ్మవారి ప్రతిమను చేయించడం జరిగింది. పంచలోహాలతో కూడిన అమ్మవారి ప్రతిమను గ్రామంలోని పురవీధుల్లో కోలాటాల నృత్యాలతో, తప్పెట్ల వాణిద్యాలతో గ్రామం మొత్తం ఊరేగించి, అమ్మవారికి సమర్పించారు. వారు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే తల్లి మా కరివేన గ్రామం జమ్మలమ్మ తల్లి అని తమ గ్రామంలో కొన్ని వందల ఏళ్ల నుండి ఈ జములమ్మ తల్లి గుడి ఇక్కడ ఉందని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఇక్కడ అమ్మవారిని పూజించుకుంటారని, తమకు వర్షాకాలం అయితే చాలా ఇబ్బందిగా ఉంటుందని, గ్రామం శివారులో ఈ గుడి ఉండడం ద్వారా సిమెంటు రోడ్డు సదుపాయం లేదని సంబంధిత అధికారులు నాయకులు చొరవ తీసుకొని సిమెంట్ రోడ్డు వేయించాలని వారు కోరారు.

శ్రీ కాశిరెడ్డి నాయన విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: ఉయ్యాలవాడ మండలంలోని నర్సిపల్లె హరివరం గ్రామాల మధ్యన ఉన్న మంగలి వారి కుంట వద్ద సోమవారం నాడు శ్రీ శ్రీ కాశిరెడ్డి నాయన విగ్రహ ప్రతిష్ఠ. సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. జగన్మోహన్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠ మహెూత్సవం జరిపించారు. హరివరం నర్సి పల్లె గ్రామ పెద్దలు నూతనంగా గుడి నిర్మాణం చేపట్టారు. సోమవారం నాడు స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ. సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు. భాస్కర్ శర్మ రవి శర్మ మరికొందరు వేద పండితులతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ వచ్చిన భర్తల అందరికీ తీర్థ ప్రసాదాలు అందించారు. ఆళ్లగడ్డ లక్ష్మి తేజస్విని కోలాటం వారి బృందంతో కోలాటం చెక్కభజనలు నిర్వహించారు.

నిరుద్యోగులకు జాబ్ మేళా

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నిరుద్యోగ యువతీ యువకులకు బహుళ జాతీయ కంపెనీ అయిన కాన్సే ర్ టాక్స్ సర్వీసెస్, హైదరాబాద్, వారి ద్వారా ప్లేస్ మెంట్ డ్రైవ్‌కు ఇంటర్వులను నిర్వహిస్తున్నట్లు శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మెన్ డాక్టర్ జి. రామకృష్ణ రెడ్డి తెలిపారు. ఈ నెల 9వ తేదీ శ్రీ రామక్రిష్ణ డిగ్రీ కళాశాల నందు ఉదయం 9గంటలకు ప్లేస్ మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళా శాల చైర్మెన్ రామకృష్ణ రెడ్డి తెలిపారు. ఏదేని డిగ్రీ విద్యార్హత కలిగిన వారు అర్హులన్నారు. ఏడాదికి రూ.1.70 లక్షల వేతనంతో పాటు అదనపు వసతులు ఉంటాయన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత, యువకులు ఈ ఉద్యోగ మేళా కి హాజరై ఉపాధి అవకాశం పొందగలరని ఆయన పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారు వారి విద్యార్హత పత్రాలు, బయోడేటా, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటోలను తెచ్చుకోవలసినదిగా కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో ప్లేస్ మెంట్ అధికారి కుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామ పంచాయితీగా బనగానపల్లె పట్టణం అవార్డు

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె గ్రామపంచాయతీ ఈవో బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియస్వచ్ఛ గ్రామ పంచాయతీ అవార్డును పొందారు. జిల్లా కేంద్రం నంద్యాలలో సోమవారం నాడు జిల్లా కలెక్టర్ స్వచ్ఛ ఆంధ్ర అవార్డు 2025 పంపిణీ చేశారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తుండడంతో బనగానపల్లె పట్టణం స్వచ్ఛ గ్రామ పంచాయతీగా ఎంపికైందని ఈవో సతీష్ కుమార్ రెడ్డి తెలిపారు.

ఉత్తమ జిల్లా స్థాయి స్వచ్ఛత వారియర్‌గా ఆళ్లగడ్డ పారిశుద్ధ్య కార్మికుడు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మున్సిపాలిటీకి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు ఎద్దుల శ్రీరాముడు జిల్లా కలెక్టర్‌చే అవార్డు అందుకున్నారు. ఉత్తమ జిల్లా స్థాయి స్వచ్ఛత వారియర్‌గా పారిశుద్ధ కార్మికుడు ఎద్దుల శ్రీరాముడు జిల్లా కలెక్టర్‌చే అవార్డు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ అధికారి బాల స్వామి పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో అవార్డు అందుకోవడంపై ఆళ్లగడ్డ మున్సి పాలిటీ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ స్థాయిలో నేరెళ్ల సాల్మన్, శివలింగం, శ్రీరాములు అవార్డులను అందుకోవడం జరిగింది. వారిని సానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి, కార్యాలయ సిబ్బంది, కార్మికులు సన్మానించారు.

వన్య సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - రుద్రవరం: అటవీ, వన్యప్రాణి సంరక్షణలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని రుద్రవరం రేంజ్ అధికారి మూర్తుజావలి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని తువ్వపల్లి మోడల్ పాఠశాలలో అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వన్య ప్రాణి వారోత్సవాలను నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు అటవీ సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి వకృత్వపు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, మక్తర్ బాష, రామకృష్ణ, రానెమ్మ, బీట్ అధికారులు మదన్ గోపాల్, సురేంద్ర గౌడ్, నరసింహారెడ్డి, జేమ్స్ పాల్, అటవీ సిబ్బంది, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిష్కార వేదిక కార్యక్రమానికి 60 ఫిర్యాదులు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు ఫిర్యాదిదారుల నుంచి 60 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలిచ్చిన ఫిర్యాదు లపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.

శిల్పి దురుగడ్డ బాలసుబ్రమణ్యం ఆచారికి ఘన సన్మానం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డకు చెందిన ప్రముఖ శిల్ప కళాకారులు దురుగడ్డ బాల సుబ్రహ్మణ్యం ఆచారి (బాలు) విశ్వకర్మ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో దసరా పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్ విశ్వకర్మ హార్ట్ ఫౌండేషన్ వారు విజయదశమి పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈనెల 5వ తేదీన హైదరాబాదు మాసాబ్ ట్యాంక్ పోలీస్ ఆఫీసర్స్ మెస్ లో ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారిని సన్మానించడం జరిగింది. ఇందులో భాగంగా ఆళ్లగడ్డకు చెందిన ప్రముఖ శిల్ప కళాకారులు దురుగడ్డ బాలసుబ్రమణ్యం ఆచారిని వారు సత్కరించి పురస్కారాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రం తొలి శాసన సభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్టర్ డాక్టర్ త్రిమూర్తుల గౌరీశంకర్ , బ్రహ్మంగారి మఠం ఈశ్వరీ దేవి మఠం పీఠాధిపతి వీర శివ కుమార స్వామి, వీరబ్రహ్మేంద్రస్వామి ఎనిమిదో తరం ముని మనవలు నొస్సం వీరం బొల్లయ్య స్వామి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు శిల్పి బాలసుబ్రమణ్యం ఆచారిని కొనియాడారు. ఆళ్లగడ్డలో శిల్పకళలకు ప్రాణం పోసిన దురుగడ్డ కుటుంబం రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు కెక్కడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నూతన రేషన్ కార్డులను పంపిణీ

విశాలాంధ్ర - నందికొట్కూరు : నియోజవర్గ పరిధిలోనిపై పాలెం గ్రామంలో లబ్ధిదారులకు సోమవారం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఎం.వెంకటయ్య ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డులను విఆర్ఓ సుందరరాజుతో కలిసి పంపిణీ చేశారు. వెంకటయ్య మాట్లా డుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రేషన్ కంపెనీలో అవకత వకలు జరగకుండా ఉండేందుకు పగడబందిగా గట్టి చర్యలు తీసుకో వడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుంద న్నారు. నందికొట్కూరు నియోజవర్గంలో నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జీ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే జయ సూర్య సహకారంతో గ్రామలు అభివృద్ధి పథంలో ముందుకు పోవడం జరుగుతుందన్నారు. హౌసింగ్ అసిస్టెంట్ అశోక్ రెడ్డి, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన

విశాలాంధ్ర - చాగలమర్రి: మండల కేంద్రంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు చేయడం పట్ల తహసీల్దారు విజయ్‌కుమార్, ఎంపీడీఓ తాహీర్‌హుసేన్, ఈఓ తారకేశ్వరీ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు ఎలక్ట్రికల్ వస్తువులు డాక్టర్ పరికరాలపై ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిం దని, కొనుగోలు చేసేందుకు సులభతరం అవుతుందని తెలిపారు. జీఎస్టీ శాతం ప్రకారమే వ్యాపారస్తులు అమ్మకాలు జరపాలని తెలి పారు. ప్రభుత్వం జీఎస్టీతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. చిన్న చిన్న వ్యాపా రస్తులకు ఎంతో లాభం చేకూరుతుందని తెలిపారు. వస్తువులు కూడా చౌకగా లభిస్తాయని తెలిపారు. ఎంఈఓ అనురాధ, పీఆర్ ఏఈ కొండారెడ్డి, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలో 69 మంది బాదిత కుటుంబాలకు రూ.39,22,163 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పంపిణీ చేశారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో సోమవారం నియోజకవర్గంలోని గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు, సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

శ్రీశైలంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - శ్రీశైలం: శ్రీశైల మహా క్షేత్రంలో పౌర్ణమి పురస్కరించుకొని ఊయల సేవ లక్ష కుంకుమార్చన పల్లకి ఉత్సవం కార్యక్రమాన్ని అర్చక స్వాములు సాంప్రదా యబద్ధం గా నిర్వహించారు. శ్రీశైల దేవ స్థానంలో ప్రతి శుక్రవారం, పౌర్ణమి మూలా నక్షత్రం రోజుల్లో ఉయ్యాల సేవ లక్ష కుంకుమార్చన ప్రతి ఆదివారం పౌర్ణమి మూల నక్షత్రం రోజుల్లో సర్కారీ సేవగా పల్లకి ఉత్సవం దేవస్థానం వారు లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ నిర్వహించడం జరుగుతుంది. పౌర్ణమి ఘడియలు సోమవారం మధ్యాహ్నం నుంచి రావడంతో ఊయల సేవ లక్ష కుంకుమార్చన పల్లకి ఉత్సవాన్ని అర్చక స్వాములు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించి, లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ సంకల్పం పట్టించారు. స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.